




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

ఆదివారం 29 జూన్ 2025


# విద్యాభివృద్ధికి సంపూర్ణ సహకారం

- జహీరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు ప్రసాద్ రెడ్డి
- కోహిర్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ
- ప్రసాద్ రెడ్డి సేవలు ప్రశంసనీయమంటున్న ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు



*కోహిర్ మేజర్ న్యూస్:*గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులకు అన్ని విధాలుగా అండగా ఉంటానని పారిశ్రామికవేత్త జహీరాబాద్ అసెంబ్లీ కాంగ్రెస్ నాయకుడు ప్రసాద్ రెడ్డి అన్నారు.జహీరాబాద్ నియోజకవర్గం, కోహిర్ మండలంలో పలు గ్రామాలలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు తన సొంత నిధులతో నోట్ బుక్స్ పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... జహీరాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా సామాజిక సేవా కార్యక్రమాలను చేపడుతున్నట్లు వివరించారు.ఈ మేరకు గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థుల చదువులకు సంపూర్ణ సహకారం అందిస్తున్నానన్నారు. జహీరాబాద్ నియోజకవర్గం పరిధికి చెందిన కోహిర్ మండలంలో పిచారగడి, పిచారగడి తండా ఏ, పిచారగడి తండా బి , మాచిరెడ్డిపల్లి, కొత్తూరు, చింతల్ఘాట్, దిగ్వాల్ గ్రామాలకు చెందిన ప్రభుత్వ ఉర్దూ మీడియం పాఠశాలలకు, ఖానాపూర్, మన్యార్పల్లీ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు స్వచ్ఛందంగా నోట్ బుక్స్ పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తన సంపూర్ణ సహకారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ తరహా విద్యను అందిస్తున్నాయని కొనియాడారు. కాంగ్రెస్ నాయకుడు ప్రసాద్ రెడ్డి చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలు విద్యాభివృద్ధికి ఆయన చేస్తున్న కృషి ఎంతో గొప్పదని విద్యార్థుల తల్లిదండ్రులు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు అభినందించారు.







## మట్టి రవాణాకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం

**: జిన్నారం తాసిల్దార్ దేవదాస్**

- : మట్టి తవ్వకాలు జరిపిన ప్రాంతాన్ని తనిఖీ చేసిన తాసిల్దార్ , ఎస్సై నాగలక్ష్మి



మిగతా 4లో

## జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్'ను కలిసిన

**: బొల్లారం మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి**



మిగతా 4లో

## మంత్రితో అభివృద్ధి అంశాలపై సమీక్ష సమావేశం...

## ప్రజా అవసరాలపై మంత్రిని కలిసిన కాట...



మిగతా 4లో

# గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

▶▶ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ▶▶ మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన





మంచాల, మేజర్ న్యూస్ (జూన్ 28) : గ్రామాల్లో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేక నిధులు కేటాయించడంతో పాటు అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. మండలంలోని నోముల, మంచాల, ఎల్లమ్మతండా, సత్తితండా, ఆంబోత్ తండా , లోయపల్లి గ్రామాల్లో పర్యటించిన ఆయన రూ. 171.50 కోట్ల అభివృద్ధి పనులకు శనివారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధికి అధిక నిధులు కేటాయిస్తుండడంతో గ్రామాలు అభివృద్ధి పరుగులు తీస్తుందన్నారు. గ్రామాల్లో సమస్యలు తలెత్తకుండా అధికారులు పనిచేయాలని సూచించారు. గ్రామాల్లో అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు ఎటువంటి సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో బాలశంకర్, తహసీల్దార్ ఎంవివి ప్రసాద్, పిఏసిఎస్ చైర్మెన్ హన్మంత్ రెడ్డి, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మెన్ గురునాథ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షుడు రాంరెడ్డి, రాష్ట్ర నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీపీ గుండెమోని జయమ్మ మల్లేష్, నాయకులు ఎద్మ నరేందర్ రెడ్డి, రమాకాంత్ రెడ్డి, జంగయ్య యాదవ్, జయానందం, జెనిగె వెంకటేష్, కావలి శ్రీనివాస్, పల్లాటి రవీందర్, గుడిమల్ల చంద్రయ్య, పెర్క మూర్తి, ఐలేష్ యాదవ్, పాశం వెంకటేష్ గౌడ్, పల్లాటి జంగయ్య, పి. బాల్‌రాజ్, తిరుమల్ రెడ్డి, జైపాల్ రెడ్డి, పల్లాటి భాస్కర్, గంట కృష్ణ, ఎండీ రియాజ్, దూసరి శ్రీనివాస్ గౌడ్, మంగళారం మహేష్, రాజేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# అగ్నివీర్ ట్రైనింగ్ నుండి మిస్సైన యువకుడు సతీష్

## కుటుంబాన్ని ఓదార్చిన జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి



అగ్రివీర్‌కు ఎంపికయిన సతీష్ (ఫైల్)



సతీష్ కుటుంబాన్ని ఓదార్చుతున్న నర్సింహారెడ్డి

కందుకూరు, మేజర్‌న్యూస్ (జూన్ 28): అగ్నివీర్‌లో ఎంపికైన యువకుని కుటుంబంలో తీరని ఆవేదన అమలు కు రంగారెడ్డి జిల్లా, కందుకూరు మండలం, బేగంపేట్ గ్రామానికి చెందిన దయ్యాల సతీష్ అనే యువకుడు ( 20) 2024 మార్చిలో అగ్నివీర్‌కు ఎంపికయ్యాడు, ఎప్రిల్ మాసంలో శిక్షణ నిమిత్తం కర్నాటక రాష్ట్రంలోని బెంగళూరులోని ది మద్రాస్ సాపర్స్ హెక్యూ మెగ్ అండ్ సెంటర్‌కు వెళ్లాడు. రెండు నెలలుగా అక్కడ శిక్షణ పొందుతున్నాడు. సతీష్‌ను శిక్షణ కేంద్రంలో ఓ సార్ శారీరకంగా, మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఈ నెల 25 వ తేదిన ట్రైనింగ్ సెంటర్ నుండి తప్పిపోయాడు.దీంతో కర్నాటక పోలీసులు మిస్సింగ్ కేసు కింద కేసు నమోదు చేశారు. కుమారుడు తప్పిపోయాడన్న విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు కొమురయ్య, సంతోష కన్నీటి పర్యంతమవుతున్నారు.

★యువకుడు మిస్సైన విషయం తెలుసుకున్న రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ మాజీ అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి శనివారం బేగంపేట్ గ్రామానికి చేరుకుని సతీష్ తల్లిదండ్రులను ఓదార్చి ధైర్యం నింపారు. ఇట్టి విషయం కేంద్రమంత్రి గంగాపురం కిషన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లానని, కర్నాటక స్థానిక ఎమ్మెల్యే, పోలీసుల అధికారులతో మాట్లాడతున్నామని తెలిపారు. సతీష్ ఆచూకి తెలిసే వరకు ప్రయత్నం చేస్తామని వారికి భరోసా కల్పించారు. ఆయన వెంట మాజీ ఎంపీటీసీ వరికుప్పల బాల్‌రాజ్, గౌర పర్వతాలు, మల్లేష్, రఘునందన్, అనిల్ తదితరులు ఉన్నారు.

### ఈర నాగమ్మ గుడి నిర్మాణానికి ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి విరాళం



కేశంపేట, మేజర్‌న్యూస్ (జూన్ 28): కేశంపేట మండలం కొండారెడ్డిపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న ఈర నాగమ్మ గుడి నిర్మాణానికి మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌రెడ్డి శనివారం లక్ష రూపాయలు విరాళం అందజేశారు. గుడి నిర్మాణానికి ఎమ్మెల్సీని సహాయం కోరిన వెంటనే లక్ష రూపాయలు విరాళం అందజేయడం పట్ల గ్రామస్తులు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు శేఖర్ పంతులు, బీఆర్‌ఎస్ నాయకులు యారం శేఖర్‌రెడ్డి, దినేష్‌సాగర్, మధు, కర్ణకోట నరేందర్, అమేరేందర్‌రెడ్డి, మల్లేష్‌యాదవ్, అంజనేయులు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు కష్టపడి చదవాలి

-రాచకొండ ఎస్‌వోటి ఏసీపీ, దాత అంజయ్య



చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 28) ఃవిద్యార్థులు కష్టపడి చదవాలని రాచకొండ ఎస్‌వోటి ఏసీపీ, దాత అంజయ్య అన్నారు. చేవెళ్ల మండల పరిధిలోని కౌకుంట్ల ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నోట్‌పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్ అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... విద్యార్థులు చెడు వ్యాసనాలకు, సెల్‌ఫోన్లకు దూరంగా ఉండాలని సూచించారు. ఫోన్ ద్వారానే అనేక నేరాలు జరగుతున్నాయని తెలిపారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే లక్ష్యాన్ని ఏర్పర్చుకుని వాటిని సాధించే దిశగా ప్రయత్నం చేయాలన్నారు. పేద విద్యార్థుల చదువులకు సహకరం అందించాలని సూచించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మయ్య, మధుసూదన్, ఉపాధ్యాయులు, స్కూల్ కమిటీ చైర్మెన్ సారా శివకుమార్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు నారేగూడెం మొగులయ్య, కార్యదర్శి కృష్ణ, సభ్యులు మహేష్, రమేష్, ప్రశాంత్, కరుణ్, శ్రీకాంత్, కరుణకర్, రవి, సత్యనారాయణ తదితరులు ఉన్నారు .

## మహా న్యూస్ ఛానల్ పై దాడికి టీడబ్ల్యూజేఎఫ్ ఖండన

## దాడి చేసిన వారిని శిక్షించాలి



హైదరాబాద్,జూన్ 28: మహా టివి న్యూస్ ఛానల్ పై బిఆర్ఎస్ కార్యకర్తల దాడిని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండించింది. హైదరాబాద్ నగరం నడిబొడ్డులో ఛానల్ ప్రధాన కార్యాలయంలో జర్నలిస్టులు పని చేస్తున్న సమయంలోనే బిఆర్ఎస్ నాయకులు పెద్ద పెద్ద బండ రాళ్ళతో విధ్వంసానికి పాల్పడడం, బీభత్సం సృష్టించడం సరికాదని ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇది ముమ్మాటికీ మీడియా స్వేచ్ఛపై తీవ్రమైన దాడి అని వారు వ్యాఖ్యానించారు. దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.ప్రజాస్వామ్యంలో పత్రికలు,ఇతర మీడియా సంస్థలు ప్రచురించే, ప్రసారం చేసే వార్తా కథనాల్లో తప్పులుంటే వాటిపై చర్యలు తీసుకోవడానికి చట్టపరమైన మార్గాలున్నాయని, కానీ ఈ విధంగా భౌతిక దాడులు చేయడం సహించరానిదని పేర్కొన్నారు. ఈ దాడిని ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, విద్యార్థులు, మేధావులు, రాజకీయ నాయకులు ముక్తకంఠంలో ఖండించాలని కోరారు. ప్రజాస్వామ్య బద్ధంగా వ్యవహరించవలసిన వివిధ పార్టీల నేతలు మీడియా సంస్థలపై, అందులో పని చేస్తున్న జర్నలిస్టులపై దాడికి దిగడం భారత రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై వార్తా కథనాలు ఇస్తే తీవ్ర పరిణామాలు ఎదురవుతాయని మహా టీవీ స్టూడియో పై దాడి చేసిన దుండగులు హెచ్చరికలు చేసినట్లు మహా టీవీ యాజమాన్యం పేర్కొన్నదని, తక్షణమే పోలీసు యంత్రాంగం, ప్రభుత్వం ఈ ఘటనపై విచారణ జరిపి దుండగులు ఎవరు..? ఎందుకు దాడి చేశారు..? అనే విషయాలను ప్రజానీకానికి తెలియపరచాలని వారు డిమాండ్ చేశారు.

# అభివృద్ధి పనుల్లో నాణ్యత అవసరం..



మణికొండ, మేజర్ న్యూస్ (జూన్ 28)ః అభివృద్ధి పనుల్లో నాణ్యత అవసరం అని సీతారాం దూళిపాళ అన్నారు. మణికొండ మున్సిపల్‌లోని ఫ్రెండ్స్ కాలనీలోని 13 డిసెంబర్ 2024 రోడ్డు వేయగా ఆరు నెలలు గడవక ముందే పాడవడం వలన అట్టి రోడ్డును మల్లి తొవ్వి కొత్తవి వేయడంతో ప్రజా ధనం వృధా అవుతుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ బిఆర్‌ఎస్ అధ్యక్షులు సీతారాం దూళిపాళ మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలని లేక పోతే ప్రజలపై భారం పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుట్టమీది నరేందర్, అందె లక్ష్మణ్‌రావు, బుద్దోలు బాబు, మహేశ్వరం బాబురావు, సంగం శ్రీకాంత్, కిరణ్ యాలల, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్దవెల్లికి బస్సు సౌకర్యం కల్పించండి



కేశంపేట, మేజర్‌న్యూస్ (జూన్ 28): కేశంపేట మండలం నిర్దవెల్లికి ఉదయం, సాయంత్రం పాఠశాలల వేళల్లో బస్సులు నడపాలని ఏఎంసీ డైరెక్టర్ భాస్కర్‌గౌడ్ నేతృత్వంలో శనివారం గ్రామస్తులు షాద్‌నగర్ ఆర్టీసీ డిపో మేనేజర్ ఉషకు వినతిపత్రం అందజేశారు. ఉదయం, సాయంత్రం నిర్దవెల్లి, శ్యాంరావుతండా నుంచి వద్యార్థులు కేశంపేట, షాద్‌నగర్ స్కూళ్లు, కళాశాలలకు కాలినడకన వెళ్లాల్సి వస్తోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే నిర్దవెల్లి నుంచి షాద్‌నగర్‌కు బస్సును నడపాలని గ్రామస్తులు డిపో మేనేజర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్‌రెడ్డి, గ్రామస్తులు ఉమాపతి, నాగరాజు, ఆమేర్, శ్రీశైలం, ఖాజాపాష, ముత్యాలు తదితరులు ఉన్నారు.

# డిగ్రీ కళాశాల విద్యార్థులకు మరింత సౌకర్యం

**- కొత్త గదుల ప్రారంభం.. - నాలుగు కోట్ల రూపాయల గ్లాండ్ ఫార్మా సిఎస్ఆర్ - నిధులతో తరగతి గదుల నిర్మాణం...**
**- 30వ తారీకు ముహూర్తం.. - ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభం**

పటాన్ చేరు మేజర్ న్యూస్ : పటాన్ చేరు నియోజకవర్గ కేంద్రాన్ని ఎడ్యుకేషనల్ అబ్బుగా తీర్చి దిద్దారంలో భాగంగా ,పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల,డిగ్రీ కళాశాల భవనంలో గ్లాండ్ ఫార్మా పరిశ్రమ సహకారంతో నాలుగు కోట్ల అంచనా వ్యయంతో నిర్మించిన 15 అదనపు తరగతి గదులు పూర్తి అయ్యాయని ఈనెల 30వ తారీకు ఉదయం తొమ్మిది గంటలకు ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.





శనివారం జూనియర్ కళాశాల డిగ్రీ కళాశాల భవనాలను ఆయన దగ్గరుండి అధికారులతో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్ ,నరసింహారెడ్డి ,జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మురళీకృష్ణ, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు భవనాన్ని తనిఖీ చేసిన జిల్లా జడ్జి

జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండల కేంద్రంలో ఇటీవల నిర్మించిన కోర్టు భవనాన్ని జిల్లా జడ్జి భవాని చంద్ర శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా బార్ కౌన్సిల్ అసోసియేషన్ సభ్యులతో కలిసి కోర్టు లోని గదులను పరిశీలించారు. కోర్టు కార్యకలాపాల నిమిత్తం ఏర్పాటు చేసిన





వసతులను పరిశీలించారు. కోర్టుకు వచ్చే ప్రజలకు అవసరమైన వసతులను కల్పించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, తాసిల్దార్ దేవదాస్, సీఐ నయీముద్దీన్, బార్ కౌన్సిల్ సభ్యులు, అధికారులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ పంపిణి



పుల్కల్ మేజర్ న్యూస్బీ.పుల్కల్ మండల కేంద్రంలో వైద్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు సీఎం సహాయ నిధి కింద చెక్కు అందజేయడం పుల్కల్ గ్రామానికి చెందిన గాజుల నజీర్ కూతురు రబియాకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేయడం జరిగింది మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఉదయ్ మాట్లాడుతూ పేదలకు ఆరోగ్యం పట్ల ఆర్థికంగా ఇబ్బందులు ఉండడం వలన సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు మండలంలోని అన్ని గ్రామాలలో ఆరోగ్యం బాగాలేక ప్రైవేట్ దవఖానాల్లో చూయించుకుంటు డబ్బులు ఖర్చు పెడుతున్న పేదలకు ఈ పథకం వరంగా మారిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బోయిని శ్రీనివాస్, నరేందర్, శ్రీనివాస్, సుమన్ రాజు, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎం ఆర్ ఎఫ్ యూనియన్ నాయకులకు సన్మానం



కొండాపూర్ మేజర్ న్యూస్ : ఎంఆర్ఎఫ్ కార్మిక ఎన్నికల్లో విజయం సాధించిన యూనియన్ నాయకులు పెద్ద గొల్ల శేఖర్. కిరణలను ఐ సి మోహన్. గౌరీ రెడ్డి శ్రీధర్ రెడ్డి తమ మిత్రబృందంతో కలిసి యూనియన్ ప్రెసిడెంట్ శేఖర్. యూనియన్ నాయకులు కిరణ్ లను శాలువాలతో పూలదండలతో ఘనంగా సత్కరించి స్వీట్లు పంచుకున్నరు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు శేఖర్ మాట్లాడుతూ తన గెలుపుకు కృషిచేసిన ఎంఆర్ఎఫ్ కార్మికులకు. పార్టీ నాయకులకు మిత్ర బృందానికి ధన్యవాదాలు తెలిపారు. కార్మిక హక్కుల కోసం ఎల్లవేళలా పనిచేస్తానని తెలిపారు.

## రామాయంపేటలో రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

రామాయంపేట మేజర్ న్యూస్ : రామాయంపేటలోని 33/11 కెవి సబ్ స్టేషన్ పరిధిలో ఆదివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని టీజీఎస్పీడీసీఎల్ అధికారులు, ఏడీఈ ఆదయ్య, ఏఈ తిరుపతి రెడ్డిలు ఒక ప్రకటనలో తెలిపారు. రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రికి సంబంధించిన 11కెవి డెడికేటెడ్ ఫీడర్ కనెక్షన్ పనులు జరుగుతున్నందున ఈ అంతరాయం ఏర్పడుతుందని వారు వెల్లడించారు. ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందన్నారు. ఈ పనుల కారణంగా దామారచెరువు, రామాయంపేట వ్యవసాయ సరఫరా, రామాయంపేట పట్టణంలో విద్యుత్ సరఫరా ఉండదు అని తెలిపారు. సంబంధిత రైతులు, పట్టణ ప్రజలు, వినియోగదారులకు సహకరించాలని కోరారు.

## ఎరువుల దుకాణాలను అకస్మిక తనిఖీ ఏడి వెంకటలక్ష్మి




కొండాపూర్ మేజర్ న్యూస్ : మండల కేంద్రం కొండాపూర్ లో వ్యవసాయ శాఖ అధికారులు ఏడి వెంకటలక్ష్మి ఏవో గణేష్ ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్టాక్ రిజిస్టర్లు, ఎరువులు, విత్తనాల వివరాలను పరిశీలించి, నాణ్యమైన పరిభోగాలు మాత్రమే విక్రయించాలని, అధిక ధరలపై అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు .

## నిరుద్యోగ యువతీ యువకులకు చక్కటి అవకాశం

**: ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్న ఆవుల రాజిరెడ్డి**




కొల్చారం మేజర్ న్యూస్ : మెదక్ జిల్లా కొల్చారం ఈరోజు మొట్టమొదటిసారి గా నర్సాపూర్ నియోజకవర్గంలో నిరుద్యోగ బాధలను అర్థం చేసుకొని నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ ప్రియతమ నాయకుడు ఆవుల రాజిరెడ్డి నర్సాపూర్ నియోజకవర్గంలో ఉన్న ప్రతి ఒక్క మండల గ్రామ లో ఉన్న యువకులకు నిరుద్యోగ లేకుండా చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నా ప్రియతమ నాయకుడు రాబోయే మూడున్నర సంవత్సరాలలో 20,000 ఉద్యోగాల లక్ష్యంతో మన ముందుకు తీసుకొస్తున్న ఈ జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోగలరని మనవి చేస్తున్నాను ఇన్ని సంవత్సరాల్లో ఏ ఒక్కరు సాహసం చేయాలని ఎవరు చేయలేని పనిని రాజన్న చేస్తున్నాడు కావున ప్రతి ఒక్క నిరుద్యోగ యువత యువకులు ఈ అవకాశాన్ని సద్విని చేసుకోగలరని మనవి నాగుల గారి మల్లేష్ గౌడ్ అధ్యక్షులు.

## పారిశుద్ధ్య పనులను ప్రారంభించిన టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి

సంగారెడ్డి:మేజర్ న్యూస్ : సంగారెడ్డి పట్టణంలోని 32వార్డులో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన తెలంగాణ రైజింగ్ వంద రోజుల ప్రణాళికలో భాగంగా పారిశుద్ధ్య పనులను మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డితో కలిసి TGIICచైర్మన్ నిర్మలజగ్గారెడ్డి ప్రారంభించారు వర్షాకాలం కావడంతో పట్టణ వీధులు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను కోరారు. ఈకార్యక్రమంలో TPCC ప్రధాన కార్యదర్శి తోపాజి అనంతకిషన్ మార్కెట్ కమిటీ చైర్మన్ రాంచందర్ నాయక్, యూత్ కాంగ్రెస్ కార్యదర్శి కూన సంతోష్, మాజీ కౌన్సిలర్ రామప్ప తులసిరాం మరియు పుష్పమ్మ, నటరాజ్, రాంచంద్రారెడ్డి, శ్రీశైలం మరియు స్థానిక కాలనీ వాసులు మున్సిపల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# మట్టి రవాణాకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం : జిన్నారం తాసిల్దార్ దేవదాస్

## : మట్టి తవ్వకాలు జరిపిన ప్రాంతాన్ని తనిఖీ చేసిన తాసిల్దార్ , ఎస్సై నాగలక్ష్మి



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం రాళ్లకత్వ గ్రామ శివారులోని

సర్వే నెంబర్ 286 లోని అసైన్మెంట్ భూముల్లో అక్రమంగా మట్టి రవాణా జరుగుతున్న సమాచారాన్ని పత్రికల ద్వారా తెలుసుకున్న రెవెన్యూ అధికారులు, పోలీసులు శనివారం సంయుక్తంగా తనిఖీ చేశారు. తవ్వకాలు జరిపిన ప్రాంతాన్ని పరిశీలించారు. 1977 పిఓటి చట్టం ప్రకారం అక్రమ మట్టి రవాణాకు పాల్పడిన వ్యక్తులకు విచారణ జరిపి త్వరలోనే నోటీసులు జారీ చేస్తామన్నారు. మట్టి రవాణా చర్యలకు పాల్పడితే చూస్తూ ఊరుకునేది లేదని చట్టపరమైన చర్యలతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తాసిల్దార్ దేవదాస్ హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్సై నాగలక్ష్మి, ఆర్ ఐ జయప్రకాష్ నారాయణ సర్వేయర్ సంగీత, స్థానికులు పాల్గొన్నారు.

# మంత్రి దామోదర్ రాజనర్సింహ గారి తనయురాలు త్రిషమ్మ మణికంఠ సమక్షంలో మాజీ యూత్ అధ్యక్షుడు ఏ ప్రభాకర్ జన్మదిన వేడుకలు



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండలంలోని సింగీతం గ్రామ రాయికోడ్ మండల కాంగ్రెస్ పార్టీ యుత్ తాజా మాజీ అధ్యక్షులు ఏ ప్రభాకర్ గారి

జన్మదిన వేడుకలు శనివారం నాడు తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారి తనయురాలు త్రిషమ్మ మణికంఠ మరియు సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య పలువురు నాయకుల సమక్షంలో జన్మదిన వేడుకలు సంగారెడ్డి లో ఘనంగా నిర్వహించి శాలువాతో సన్మానించి బొకే ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు మరియు కేక్ కట్ చేసి తినిపించి వారికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు మరియు నిండు నూరేళ్లు చల్లగా జీవించాలని వారు మరియు పలువురు నాయకులు దీవించారు ఈయొక్క కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలాజీ నర్సింలు, నాయకులు రఫిక్ మియా, అంజత్ ఖాన్, మోహన్, రాహుల్, ప్రశాంత్, తదితరులు పాల్గొని దీవించారు.

# జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్'ను కలిసిన బొల్లారం మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి

జిన్నారం మేజర్ న్యూస్:రాష్ట్ర కార్మిక మంత్రి వివేక్'ను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, బొల్లారం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి శనివారం నగరంలో పటాన్చెరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఇటీవల జిల్లా ఇన్చార్జి, మంత్రిగా అదనపు బాధ్యతలు చేపట్టిన సందర్భంగా చంద్రారెడ్డి వివేక్'ను ఘనంగా సన్మానించారు. పటాన్చెరువు నియోజకవర్గంలో పరిశ్రమలు పెద్ద సంఖ్యలో ఉన్న కారణంగా సీఎం రేవంత్ రెడ్డి ఇన్చార్జి మంత్రిగా నియమించడంపై సంతోషం వ్యక్తం చేశారు. పరిశ్రమల్లో ఏదైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని జిల్లా ఇన్చార్జి, మంత్రి నియోజకవర్గం నాయకులకు సూచించినట్లు తెలిపారు. ప్రతి ఒక్క కార్మికునికి పరిశ్రమలలో ఈఎస్ఐ, పిఎఫ్ అందించాలని, లేనిపక్షంలో చర్యలు చేపట్టే విధంగా కృషి చేస్తానని ఈ సందర్భంగా మంత్రి నాయకులకు హామీ ఇవ్వడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి.జైపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ గోపాలమ్మ,



మున్సిపల్ నాయకులు సంపత్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రాజు, చక్రపాణి, మాజీ వార్డ్ మెంబర్ భాస్కర్, యువజన నాయకులు ఇమ్రాన్, బషీర్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య సేవలో అప్రమత్తంగా ఉండాలి

## డిసిహెచ్ఎస్ సంగారెడ్డి : ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ



అందోల్ మేజర్ న్యూస్: వైద్య సేవలో రోగులకు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అప్రమత్తంగా వైద్య సిబ్బంది ఉండాలని డిసిహెచ్ఎస్ సంగారెడ్డి అన్నారు. శనివారం జోగిపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో వైద్య సేవలు తీసుకుంటున్న రోగుల వద్దకు వెళ్లి డాక్టర్ల పనితీరు, సమయానికి వైద్య సేవలు అందిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్ సేవలు, మందులు అందుబాటులో ఉంచాలని, వానాకాలం సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూపరిడెంట్ డాక్టర్ సౌజన్యకు సూచించారు. రోగుల పట్ల ఎలాంటి నిర్లక్ష్యం చేయకూడదని ఆయన ఆదేశించారు. ఆసుపత్రిలో అందిస్తున్న సేవల పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం డాక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఆస్పత్రికి వచ్చే రోగులకు సకాలంలో వైద్యం అందించాలని, రోగుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని ఆయన సూచించారు. ఆస్పత్రిలో నార్మల్ డెలివరీలు ఎక్కువగా అయ్యేలా చూడాలన్నారు. ఈ మధ్యకాలంలో సర్జరీలో చేస్తున్న తీరును ఆయన ప్రశంసించారు. పరిసరాల అపరిశుభ్రత తప్పనిసరి అని ఆయన సూచించారు. సేవల్లో రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించవద్దని ఆయన సూచించారు.

# మంత్రితో అభివృద్ధి అంశాలపై సమీక్ష సమావేశం... ప్రజా అవసరాలపై మంత్రిని కలిసిన కాట...





పటాన్ చేరు మేజర్ న్యూస్ : పటాన్ చేరు నియోజకవర్గానికి సంబంధించిన అభివృద్ధి - పనులపై చర్చించేందుకు తెలంగాణ సచివాలయంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ను కలిసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పటాన్చెరు నియోజకవర్గంలోని పలు సమస్యలు ఇతర అభివృద్ధి కార్యక్రమాలపై మంత్రితో చర్చించారని ఆయన అన్నారు. సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ రెడ్డి, వడ్డే కృష్ణ ,సుధాకర్ యాదవ్ ,నర్సింగరావు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి వివేక్ వెంకటస్వామి కి... శుభాకాంక్షలు తెలిపిన... నాయకులు..



పటాన్ చేరు మేజర్ న్యూస్ : ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి గా ఇటీవల నియమితులైన తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, ఫ్యాక్టరీలు, మరియు గనులు భూగర్భ శాస్త్ర శాఖ మంత్రి శ్రీ వివేక్ వెంకటస్వామి ని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సత్కరించారు. శనివారం సోమాజిగూడలోని ఆయన నివాసంలో పటాన్ చేరు నియోజకవర్గం నుండి కాంగ్రెస్ శ్రేణులు భారీ సంఖ్యలో వెళ్లి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాట శ్రీనివాస్ గౌడ్, ప్రతాప్ రెడ్డి నరేందర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి చంద్రారెడ్డి తాజా మాజీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



సంగారెడ్డి నియోజకవర్గం కొండాపూర్ మండలం లో నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన C,I, సుమన్ కుమార్, S.I. సోమేశ్వరి లను మర్యాదపూర్వకంగా కొండాపూర్ పోలీస్ స్టేషన్లో కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. కొండాపూర్, సిఐ,ఎస్ఐ . లను శాలువాలతో సన్మానించి సత్కరించి పూల బోకెను లతో సన్మానించారు. నాయకులు డి ప్రేమానందం . డి నాగయ్య . ప్రవీణ్, నర్సింలు. కుమార్, డి సుధాకర్, డీ విజయ్ కుమార్, తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సన్మానించినారు.

# నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన సీ ఐ, ఎస్ ఐ

### కలిసిన కాంగ్రెస్ మండల నాయకులు

కొండాపూర్ మేజర్ న్యూస్ : కొండాపూర్ మండలం: మండలానికి నూతనంగా పదవి చేపట్టిన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ) మరియు సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ)లను కొండాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించిన ఈ సమావేశానికి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వై ప్రభు సొసైటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి. సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీలు నరసింహారెడ్డి. కిషన్ నాయక్. వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్. మాజీ సర్పంచ్ నరసింహులు. మల్లారెడ్డి.,






గంగారం మాజీ ఉపసర్పంచ్ నర్సింలు. యువజన నాయకులు మరియు కార్యకర్తలు హాజరయ్యారు. నూతన అధికారులకు పుష్పగుచ్ఛాలు అందించి, మండలంలో శాంతిభద్రతలు, శ్రేయస్సు కోసం పోలీసు శాఖతో కలిసి పని చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. పోలీసులు ప్రజల కోసం చేస్తున్న సేవలను అభినందిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి సమగ్రంగా పని చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సీఐ మరియు ఎస్ఐలు కూడా ప్రజలతో మమేకంగా ఉండి, న్యాయం, శాంతి, భద్రత కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# పరిసరాల పరిశుభ్రత పాటించాలి



పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్ : ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పరిసరాల పరిశుభ్రతను పాటించాలని పెద్ద శంకరంపేట పిహెచ్సి సిబ్బంది యాదయ్య పేర్కొన్నారు.. శనివారం పేటలోని బాలుర సంక్షేమ వసతి గృహంలో వంట పని చేసే వారికి మిగతా సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించారు.. విద్యార్థులు సిబ్బంది తప్పనిసరిగా వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత పాటించాలని వారు సూచించారు.. ఈ కార్యక్రమంలో పి హెచ్ సి సిబ్బంది పౌలు.. హాస్టల్ వార్డెన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# పేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన

పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : పెద్ద శంకరంపేట లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులకు విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన నిర్వహించారు.. ఈ సందర్భంగా అగస్త్య ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో మానవ అవయవాలకు సంబంధించిన గుండె కన్ను అస్తిపంజరం ఊపిరితిత్తులు మెదడు మొదలైన వాటి పనితీరును సంబంధిత పరికరాలు సహాయంతో విద్యార్థులకు వివరించారు.. భౌతిక శాస్త్రంలో కుంభాకార పుటాకార దర్పణాలు కాంతి పరావర్తనం తదితర విషయాలకు సంబంధించి నమూనాలు పెరిస్కోప్ ఉపయోగాలు మొదలైన పరికరాల సహాయంతో విద్యార్థులకు ప్రయోగాత్మకంగా వివరించారు.. ఆయా పాఠశాలల విద్యార్థులు ఈ ప్రదర్శనలు తిలకించారు.. ఈ కార్యక్రమంలో అగస్త్య ఫౌండేషన్ బాధ్యులు శ్రీకాంత్ వెంకటేశం దిగంబర్ ప్రధానోపాధ్యాయులు విట్టల్ ఉపాధ్యాయులు



రవి లక్ష్మణ్, ఉషారాణి ప్రవీణ్ హనుమాన్లు శ్రీనివాస్ వెంకటేశం ఆయా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# మూసాపేట మాజీ ఎంపిటిసి మృతి



పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : పెద్ద శంకరంపేట మండల పరిధిలోని మూసాపేట మాజీ ఎంపీటీసీ రమావత్ బాలి బాయీ (95) శనివారం మృతి చెందారు.. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందింది.. గతంలో ఆమె ఎంపీటీసీగా ప్రజా ప్రతినిధిగా ఉన్నప్పుడు చేసిన సేవలను పలువురు గుర్తు చేసుకున్నారు.. మండల పరిధిలోని ఆయా గ్రామాల నాయకులు ఆమె మృతి పట్ల సంతపం వ్యక్తం చేశారు.

# ఎస్ టి పి ప్లాంట్ కు కేటాయించిన స్థలాన్ని పరిశీలించిన రెవెన్యూ అధికారులు



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని సర్వే సంఖ్య (268 ) 11 ఎకరాల 19 గుంటలు ఉండగా స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సహకారంతో నిర్మించనున్న ఎస్ టి పి ప్లాంట్ కు కేటాయించిన స్థలాన్ని తాసిల్దార్ దేవదాసుతో కలిసి మాజీ జెడ్పిటిసి కోలన్ బాల్ రెడ్డి పరిశీలించారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సహకారంతో 10 ఎకరాల విస్తీర్ణంలో 62 కోట్ల వ్యయంతో ప్లాంట్ నిర్మాణాన్ని చేపడుతున్నట్లు మాజీ జెడ్పిటిసి బాల్ రెడ్డి తెలిపారు. దీంతో గృహాలుజి విడుదల చేసే వ్యర్థాలు శుద్ధికరణ ప్రక్రియ సాఫీగా సాగుతుందని సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆర్ ఐ జయ ప్రకాష్ నారాయణ, సర్వేయర్ సంగీత, మాజీ కౌన్సిలర్లు సాయి కిరణ్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, బీరప్ప యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### : మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏసయ్య



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ : కాంగ్రెస్ అంటేనే రైతుల ప్రభుత్వం అని రాయికోడ్ మండల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏసయ్య అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని సమయానికి ఎరువులు అందుబాటులో ఉండడం పంటలు వేసే సమయంలో రైతుబంధు డబ్బులు రైతుల ఖాతాలో జమ చేయడం రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వడం అనేది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వానికి సాధ్యమని తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వంలో 18 నెలలు రైతులకు ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిందని తెలిపారు రైతు రుణమాఫీ ఉచిత విద్యుత్ 200 యూనిట్లు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం గ్యాస్ సబ్సిడీ రైతు భరోసా బీసీ కమిషనర్ ఏర్పాటు కులగణన రైతు కమీషన్ ఏర్పాటు విద్య కమీషన్ ఏర్పాటు విద్యా కమిషన్ ఏర్పాటు వైశ్య కార్పొరేషన్ రైతు కూలీలకు రైతు భరోసా సన్న వడ్లకు 500 బోనస్ ఇలాంటి అనేక పథకాలు చేపట్టిన ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రజల పార్టీ అని తెలిపారు.

# ఉదారత చాటుకున్న హెచ్ఎం స్నేహితులు

పాపన్నపేట, మేజర్ న్యూస్:పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్నేహితులు పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులు, బ్యాగులు బూట్లు అందించి తమ ఉదారత చాటుకున్నారు. పాపన్నపేట మండల పరిధిలోని ఎంకేపల్లి కాలనీ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు 30వేల విలువగల సామాగ్రి అందించారు. పాఠశాల హెచ్ఎం సుమలత 1992- 96 సంవత్సరాలలో వర్గల్ నవోదయ పాఠశాలలో చదువుకున్నారు. తాను పనిచేస్తున్న పాఠశాలలో సౌకర్యాల కొరతపై తమ సహచర పూర్వ విద్యార్థులకు తెలపడంతో వారు స్పందించి విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులు, షూలు తదితర వస్తువులు అందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ప్రతాప్ రెడ్డి , పంతులు రాజు , మాజీ సర్పంచ్ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే “పల్లా” కు బిఆర్ఎస్ నాయకుల పరామర్శ

మద్దూర్/మేజర్ న్యూస్ : ఇటీవల ఆసుపత్రి నుంచి ఇంటికి తిరిగి వచ్చిన జనగామ ఎమ్మెల్యే పల్లె రాజేశ్వర్ రెడ్డిని మద్దూర్ మండల తాజా మాజీ ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి మద్దూర్ దూల్మిట్ట మండలాల బిఆర్ఎస్ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు శనివారం హైదరాబాదులోని ఆయన నివాసంలో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి త్వరగా కోలుకొని నియోజకవర్గ ప్రజలకు సేవలు అందించాలని నాయకులు ఆకాంక్షించారు. అనంతరం కట్ట మైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు యూత్ నాయకులు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# వనస్థలిపురంలో సిసి రోడ్డు పనులను ప్రారంభించిన కార్పోరేటర్ రాగుల



వనస్థలిపురం, మేజర్‌న్యూస్ః వనస్థలిపురం డివిజన్ పరిధిలోని వనస్థలిపురం జై హింద్ బాబు వీధిలో 62 లక్షల రూపాయల నిధులతో చేపట్టనున్న సిసి రోడ్డు పనులకు కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి కాలనీ వాసులతో కలిసి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ కాలనీల అభివృద్ధే ధ్యేయంగా, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం ప్రజల మధ్యలో ఉంటు ప్రజల కోసం పని చేస్తున్నానన్నారు. అందులో భాగంగానే వనస్థలిపురం డివిజన్ అభివృద్ధి కోసం కోట్ల రూపాయలు నిధులు తీసుకువచ్చి అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నానని తెలిపారు. రాబోయే రోజుల్లో వనస్థలిని సమస్యలు లేని డివిజన్‌గా తీర్చి దిద్దుతానని ఈ సందర్భంగా కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి వెల్లడి ంచారు. వనస్థలిపురం నివాసుల సంక్షేమ సంఘం అధ్యక్షులు రేణిగుంట్ల జగదీష్‌కుమార్, ప్రధాన కార్యదర్శి కొలిశెట్టి సంజయ్‌కుమార్‌లు మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించి చేసిన పనులు నాలుగు కాలాలు ప్రజలకు ఉపయోగపడే విధంగా నిర్మించాలని కోరారు. వనస్థలిపురం కాలనీల అభివృద్ధిలో భాగంగా కాలనీలో నెలకొన్న సమస్యలను దశల వారిగా పరిష్కరించేవిధంగా కృషి చేయాలని ఈ సందర్భంగా వారు కార్పోరేటర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం నివాసుల సంక్షేమ సంఘం అధ్యక్షులు రేణిగుంట్ల జగదీష్‌కుమార్, ప్రధాన కార్యదర్శి కొలిశెట్టి సంజయ్‌కుమార్, అసోసియేట్ ప్రసిడెంట్ భీరం శ్రీధర్, ఉపాధ్యక్షుడు ఎంపి నరసింహరాజు, జాన్, సంయుక్త కార్యదర్శి శ్రీధర్ నాయుడు, కార్యనిర్వాహక కార్యదర్శి సాయికిరణ్‌గౌడ్, ఇంద్రసేనారెడ్డి, సభ్యులు వెంకటేష్, సంతోష్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# జూలై,3-4 తేదిల్లో రాంకోఠిలోని కచ్చి భవన్‌లో క్రియేటివ్ ఆర్ట్స్ తరపున స్టయిల్ పిఠారా ఎగ్జిబిషన్

సిటీబ్యూరో, మేజర్‌న్యూస్ః రాంకోఠిలోని కచ్చి భవన్‌లో జూలై,3వ ,4వ తేదిల్లో ప్రముఖ సామాజిక సంస్థ క్రియేటివ్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో " స్టయిల్ పిఠారా" ఏగ్జిబిషన్‌ను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు రమా రాఠి,వైశాలి ఇనానీ,మీనాల్ సర్డ్, వినీత్ బల్‌దేవలు తెలిపారు. శనివారం కోఠి ఆంధ్ర బ్యాంకు హస్మత్‌గంజ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని ఏగ్జిబిషన్‌కు సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ సంస్థ 2019వ సంవత్సరంనుంచి ప్రతిఏటా ఏగ్జిబిషన్‌ను నిర్వహిస్తున్నామని,ఈ ఏగ్జిబిషన్‌కు మహిళలనుంచి ఎంతో ఆదరణ లభిస్తుందన్నారు. ఈసారి నిర్వహించే ఏగ్జిబిషన్‌కు 100కు పైగా స్టాల్స్‌ను ఏర్పాటు చేస్తున్నామని,రాఖీ,తీజ్ మేళా పండుగలను దృష్టిలో ఉంచుకుని ఈ ఏగ్జిబిషన్‌ను నిర్వహిస్తున్నట్లు,ఈ ఏగ్జిబిషన్‌లో దేశంలోని పలు రాష్ట్రాలనుంచి ఔత్సాహిక మహిళా వ్యాపారవేత్తలుకూడ పాల్గొని,వారికూడ తమ ఉత్పత్తులను ఈ స్టాల్‌లో ప్రదర్శిస్తున్నట్లు వారు తెలిపారు. తమ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే స్టయిల్ పిఠారా ఏగ్జిబిషన్‌లో మహిళల చేతుల్లో స్వయంగా తయారు చేసిన పలు రకాల వస్తువులు, జ్యేల్లర్స్,డ్రెస్,రాఖీ,తీజ్ మేళా,విభిన్న రకాల వస్తువులు అందుబాటులో ఉంటాయన్నారు. ఏగ్జిబిషన్‌ద్వారా వచ్చిన లాభాలను ప్రత్యేకంగా సామాజీక సేవా కార్యక్రమాల్లో భాగంగా రిహబిలిటేషన్,ఆర్ఫాన్ సంస్థలకు అందజేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ ఏగ్జిబిషన్ ప్రారంభోత్సవ వేడుకలకు ముఖ్య




అతిథిగా కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి సతీమణి జి. కావ్య కిషన్‌రెడ్డి,గైనాకాలజిస్ట్ డా. శ్వేతా అగర్వాల్,బి.జె.పి. రాష్ట్ర జాయింట్ ట్రెజరర్ విజయ్ సురానాల చేతులమీదుగా ప్రారంభిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. రెండు రోజులపాటు జరిగే ఈ ఏగ్జిబిషన్ ప్రతి రోజు ఉదయం 10.00 గంటలనుంచి రాత్రి 9.00 గంటలవరకు కొనసాగుతుందని, తాము నిర్వహించే ఈ ఏగ్జిబిషన్ కేవలం సామాజీక సేవలకోసమే నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

# జొప్లా ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ సందర్శించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : హైదరాబాద్ మల్లాపూర్ జొప్లా ఎంప్లాయిస్ యూనియన్ సభ్యుల విన్నపం మేరకు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కార్మిక యూనియన్ అధ్యక్షులు కూన శ్రీశైలం గౌడ్ జొప్లా ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీని సందర్శించి ఎంప్లాయిస్ యూనియన్ సమస్యలపై కంపెనీ ఎండీతో మాట్లాడడం జరిగింది. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ కార్మికులతో కలిసి ఐఎన్టియుసి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ కార్మికుల, కర్షకుల సమస్యలపై నిరంతరం పోరాడుతు, కార్మికుల అభివృద్ధికి దోహదపడతానన్నారు. అనంతరం జొప్లా ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు మాట్లాడుతూ జొప్లా ఎంప్లాయిస్ యూనియన్ అగ్రిమెంట్, ఎంప్లాయిస్ ఇంక్రిమెంట్ వాటిపై కంపెనీ ఎండీ శ్రీనివాస్ తో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేశారని తెలిపారు. కార్మికుల యూనియన్ ప్రెసిడెంట్ కూన శ్రీశైలం గౌడ్ ఎల్లప్పుడు మాకు అండగా ఉంటారని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జొప్లా ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ సెక్రెటరీ చంద్రమౌళి గౌడ్, వైస్ ప్రెసిడెంట్ వివిఎన్ మూర్తి, కె. ప్రవీణ్, ట్రెజరర్ బాలకృష్ణ,జాయింట్ సెక్రెటరీ బాబు కుమార్, యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి



చందానగర్,మేజర్ న్యూస్ : అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని చందా నగర్ డివిజన్ కార్పొరే టర్ మం జుల రఘునాథ్ రెడ్డి అన్నారు. డివి జన్ పరిధిలోని కేఎస్ఆర్ కాలనీ లో నుతనంగా చేపడుతున్న సీసీ సిసి రోడ్డు నిర్మాణా పనులను శని వారం ఇంజనీరింగ్ అధి కారుల ,కాలనీ వాసులతో కలిసి కార్పొరే టర్ మంజుల రఘునాథ్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోడ్డు పనుల్లో నాణ్యత విషయంలో ఎటువంటి రాజీ పడకూడదని స్పష్టం చేశారు. నిర్మించే రోడ్డు ఉపరితలం (సర్ఫేస్), సమతలంగా ఉండాలని, వాహనదారులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని ఆదేశించారు. రోడ్డు నిర్మాణంలో కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటించకపోతే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు కార్పొరేటర్ సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు లింగారెడ్డి,రామారావు, సుందీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బ్యాడ్మింటన్ విజేతలకు బహుమతుల ప్రదానం







హయత్ నగర్, మేజర్ న్యూస్: యోనెక్స్ సన్ రైస్ 11 వ తెలంగాణ సీనియర్ బ్యాట్మెంటన్ ఛాంపియన్షిప్ 2025 ముగింపు కార్యక్రమం శనివారం జరిగింది. బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆధ్వర్యంలో అసోసియేషన్ కోశాధికారి, కోచ్ హర్ష నేతృత్వంలో జరిగిన విశ్వవర్మ బ్యాడ్మింటన్ అకాడ మీ మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియం రైల్వే స్పోర్ట్స్ కాంప్లెక్స్ సికింద్రాబాద్లో ముగింపు కార్యక్రమం జరగ గా ఏఎల్డి డిసిపి, బ్యాట్ వైస్ ప్రెసిడెంట్ వెంకటరావు తో కలిసి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బ్యాట్మెంటన్ అసోసియేషన్ అధ్యక్షుడు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. అనంతరం వివిధ విభాగాలలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఆర్ఆర్ డి బి ఏ మరియు టిఓసి ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# పద్మశ్రీ మందకృష్ణ మాదిగకు ఆహ్వానం



అమీర్ పేట,మేజర్ న్యూస్: ఎంఆర్పీఎస్ నాయకుడు దళిత రత్న పొలిమేర సంతోష్ కుమార్ మాదిగ ఆధ్వర్యంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగను సనత్ నగర్ కు చెందిన నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. పద్మశ్రీ అందుకున్న నేపథ్యంలో ఆయనను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలను తెలియజేశారు. అదే విధంగా బల్కంపేట శ్రీ ఎల్లమ్మ కల్యాణోత్సవాలకు ఆహ్వానాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో నారాయణ, సతీష్,రామేశ్వరం రమేశ్,రాములు,రాష్ట్ర నాయకులు తదితరులున్నారు.

# బిసి నేత ఆర్.కృష్ణయ్యను మర్యాద పూర్వకంగా కలిసిన కౌలె జగన్నాథం

## శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన ఆర్. కృష్ణయ్య



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః బిసి నేత, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్యను అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం మర్యాద పూర్వకంగా కలిశారు. జగన్నాదంకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుపుతు శాలువాతో సత్కరించారు ఆర్. కృష్ణయ్య. జగన్నాదంకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం అధ్యక్షులు కంజర్ల కృష్ణమాచారి ఉన్నారు.

## నేషనల్ హెచ్ఆర్‌డీ నెట్‌వర్క్ కార్యాలయం ప్రారంభం చేసిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: నేషనల్ హెచ్ఆర్‌డీ నెట్‌వర్క్ (ఎన్‌హెచ్ఆర్‌డీఎన్) హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ లో తన అత్యాధునిక కార్యాలయాన్ని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు శనివారం ప్రారంభం చేశారు. ఇది దేశవ్యాప్తంగా మానవ వనరుల అభివృద్ధి,ఎక్సలెన్స్, సృజనాత్మకత,సుస్థిరాభివృద్ధి దిశగా తన కృషిని చాటడంలో ఎన్‌హెచ్ఆర్‌డీఎన్ నిబద్ధతకు ఒక నిదర్శనం.నాయకత్వం, అభివృద్ధి, వృత్తిగత సర్టిఫికేషన్ ప్రోగ్రాంలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలకు ఇది ఒక కేంద్ర కార్యాలయంగా రూపొందుతుందని ఎన్‌హెచ్ఆర్‌డీఎన్ హైదరాబాద్ విభాగం ప్రారంభించిన ఈ ప్రాజెక్టు సూచిస్తోంది. అందరికీ ఉపయోగపడే ప్రాంతం, చర్చలకు ప్రోత్సాహం,నిరంతర అభ్యాసం, వివిధ రంగాల్లోని హెచ్ఆర్ నిపుణుల మధ్య పరస్పర విధానాల మార్పిడి లాంటి వాటన్నింటికీ ఇది ఒక చక్కటి

### మెరుగైన మానవ వనరుల అభివృద్ధి సాధిస్తామని ప్రతిజ్ఞ

వేదికగా నిలిచేలా అద్భుతంగా ఈ భవనాన్ని తీర్చిదిద్దారు.దేశంలో బలమైన మానవ పెట్టుబడి పునాది వేయడానికి తమ సమిష్టి కృషికి నిదర్శనం గా ఈ కొత్త కేంద్రం నిలుస్తుందని ఎన్‌హెచ్ఆర్‌డీఎన్ హైదరాబాద్ విభాగం అధ్యక్షుడు డాక్టర్ విపుల్ సింగ్ అన్నారు. హెచ్ఆర్ వృత్తినిపుణులకు ఇది ఒక డైనమిక్ వ్యవస్థను అందిస్తుందని ఆయన చెప్పారు. ప్రస్తుతం మారుతున్న పని వాతావరణం నేపథ్యంలో ఎప్పటికప్పుడు విజ్ఞానాన్ని పంచుకోవడం, నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం అత్యంత కీలకమని వివరించారు. ముఖ్యంగా హైదరాబాద్ కేంద్రంగా ఉన్న హెచ్ఆర్ నిపుణులు వృత్తిపరంగా ఎదిగేందుకు తాము గణనీయంగా కృషిచేస్తామని హామీ ఇచ్చారు. పరిశ్రమ, విద్యాసంస్థలతో పాటు వివిధ రంగాల్లో మానవనరులను మరింత బలోపేతం చేయాలన్న లక్ష్యాన్ని ఈ అత్యాధునిక కేంద్రం మరింత బలపరుస్తుంది.ఈ కొత్త భవనం వల్ల కలిగే విస్తృత ప్రభావం గురించి జాతీయాధ్యక్షుడు ప్రేమ్ సింగ్ మాట్లాడుతూ, "నైపుణ్యాలు, నాయకత్వాలను పోషించాలన్న ఎన్‌హెచ్ఆర్‌డీఎన్ జాతీయ నిబద్ధతను ఈ హైదరాబాద్ కార్యాలయ ప్రారంభం ప్రతిబింబిస్తుందని తెలిపారు. హెచ్ఆర్ వృత్తి నిపుణులకు సాధికారత కల్పించడంలో ఈ కేంద్రం కీలకపాత్ర పోషిస్తుందని చెప్పడంలో ఏమాత్రం అనుమానం అక్కర్లేదు. తద్వారా ఇది వివిధ సంస్థలను,దేశవ్యాప్తంగా సమాజాన్ని కూడా బలోపేతం చేస్తుందని చెప్పారు. ఎన్‌హెచ్ఆర్‌డీఎన్ మాజీ అధ్యక్షులు, ఎగ్జిక్యూటివ్ సభ్యులు, విశిష్ట అతిథులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మాగంటి గోపినాథ్‌కు ఘన నివాళి



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ నియో జకవ ర్గంలోని యూసఫ్ గూడ డివిజన్‌లోని మహామూద్ ఫంక్షన్ హాల్లో, స్థానిక కార్పొరేటర్ రాజ్ కుమార్ పటేల్ ఆధ్వర్యంలో, జూబ్లీ హిల్స్ శాసనసభ్యులు మరియు హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటి గోపి నాథ్‌కు ఘన నివాళులు అర్పిస్తూ సంతాప సభ నిర్వహించబడింది. ఈ కార్య క్రమంలో మాగంటి గోపినాథ్ గారి సతీమణి శ్రీమతి మాగంటి సునీత గోపి నాథ్, కుమార్తెలు అక్షర నాగ, దిషిరా, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, పోచంపల్లి శ్రీనివాస్, జూబ్లీహిల్స్ మాజీ ఎమ్మెల్యే విష్ణు వర్ధన్ రెడ్డి, రావుల శ్రీధర్ రెడ్డి, సోహైల్, కార్పొరేటర్లు దేదీప్యా రావు, వెల్దండా వెంకటేష్, అప్పాల సురేంద్ర యాదవ్, ఇతర డివిజన్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగ రాజీలేని పోరాటం, సేవలకు గుర్తింపే 'పద్మశ్రీ పురస్కారం' : ఎన్. వినయ్, వీహెచ్ పీఎస్ జిల్లా అధ్యక్షులు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ చేస్తున్న రాజీలేని పోరాటం, సేవలకు గుర్తింపుగా ఆయనకు పద్మశ్రీ అవార్డు లభించిందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి(వీ హెచ్ పీఎస్) అధ్యక్షులు ఎన్. వినయ్ అన్నారు. శనివారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, పద్మశ్రీ మందక్రిష్ణ మాదిగని పూలమాలలు, శాలువాతో వికలాంగులు ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా వినయ్ మాట్లాడు తూ...వికలాంగుల పెన్షన్స్ కోసం, వికలాంగుల హక్కులు, సంక్షేమం కోసం మందకృష్ణ మాదిగ నిరంతరం అండగా నిలిచి సమస్యల పరిష్కారం కోసం పోరా డారని తెలిపారు. వృద్దులు, వితంతువులు, ఒంటరి మహిళల పెన్షన్స్ కోసం అయినా అలుపెరగని పోరాటాలు, ఉద్యమాలు చేసి పెన్షన్స్ పెరిగేలా కృషి చేశారని కొనియాడా రు. గుండె జబ్బున్న పిల్లల కోసం పోరాటం చేసి ఆరోగ్యశ్రీ రూపకర్త అయ్యారని, ఎస్ సీ వర్గీకరణ కోసం గత 30 సంవత్సరాల నుండి సుధీరంగా పోరాటం చేసి, ఎస్ సీ వర్గీకరణ అమలు చేయించారని చెప్పారు. గతంలో రేషన్ కార్డుపై, ఒక మనిషికి 4 కిలోలు మాత్ర మే బియ్యం ఇస్తుండే వారని, మందకృష్ణ మాదిగ చేసిన రాజీ లేని పోరాటం వల్లనే, నేడు ఒకరికి 6 కిలోల బియ్యం వస్తున్నాయ ని తెలిపారు. ఇలా అయినా చేస్తున్న పోరా టాలకు, సేవలకు గుర్తించి కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ఇవ్వడం జరిగిందన్నారు. ఆయన ముమ్ముందు మరిన్ని అవార్డులు అందుకోవాలని మనస్ఫూర్తిగా ఆ భగవం తుని కోరుకుంటున్నానని వినయ్ తెలి పారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక అధ్యక్షులు కొల్లి నాగేశ్వర్ రావు, కె బి జయహరి, పండు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# చదువులు సమాజ అవసరాలకు అనుగుణంగా ఉండాలి

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : స్టాన్లీ మహిళా ఇంజనీరింగ్ కళాశాల్లో వర్క్ షాప్ ఎక్స్పో - 2025 ఘనంగా నిర్వహించారు. అధ్యాపకులు డా. కే రాజేష్ ఆధ్వర్యంలో అబిడ్స్, చాపల్ రోడ్డు కళాశాలలో శనివారం జరిగిన ఈ వర్క్ షాప్ లో దాదాపుగా వందకు పైచిలుకు క్రియాశీలకమైన ప్రాజెక్టు మోడల్స్ ప్రదర్శించడం జరిగింది. ఈ వర్క్ షాప్ కు ప్రొఫెసర్ ఎల్. శివరామకృష్ణ (డైరెక్టర్ రీసర్చ్ అండ్ డెవలప్మెంట్, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, ఉస్మానియా యూనివర్సిటీ ) ముఖ్య అతిథిగా మరియు న్యాయ నిర్ణేతగా హాజరై ప్రసంగించారు. ఇంజనీరింగ్ అంటే కేవలం పుస్తకాల చదువుతో ముగిసిపోయేది కాదని అది మన ఆలోచనల్ని, ఆవిష్కరణ సామర్థ్యాన్ని, సమాజ అవసరాలకు అనుగుణంగా మార్చే విధంగా ఉండాలని చెప్పారు. ఇంజనీరింగ్ మోడల్స్ ప్రదర్శన ద్వారా కేవలము తర్కమే కాకుండా, ప్రాక్టికల్ అప్లికేషన్స్ కూడా నేర్చుకోవాలని సూచించారు. ప్రస్తుతం మన దేశం యువ ఇంజనీర్లకు అపారమైన అవకాశాలు కలిగిన దశలో ఉందని, మేకిన్ ఇండియా, డిజిటల్ ఇండియా, సస్టైనబుల్ డెవలప్మెంట్, గ్రీన్ ఎనర్జీ వంటి కార్యక్రమాల్లో యువ ఇంజనీర్లు ముఖ్యమైన పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. విద్యార్థులు గొప్ప శాస్త్రవేత్తలైన సర్ సివి రామన్, మేడం క్యూరీ మరియు గొప్ప ఇంజనీర్ అయిన మోక్షగుండం విశ్వేశ్వరయ్య లాంటి వారిని ఆదర్శంగా తీసుకొని సాంకేతిక ప్రతిభను, ఆవిష్కరణ శక్తిని ప్రపంచానికి చూపించాలని కోరారు. విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలలో రోబోటిక్ టెక్నాలజీ, సెక్యూరిటీ డిటెక్టర్స్, రీఛార్జిబుల్ మిషన్స్, సోలార్ ఎనర్జీ, ఎలక్ట్రిక్ కార్, డ్రోన్ టెక్నాలజీ,



త్రీడీ ప్రింటింగ్ టెక్నాలజీ మొదలగునవి ప్రాముఖ్యాన్ని సంతరించుకున్నాయి. న్యాయ నిర్ణీతగా హాజరైన ప్రొ. శివరామకృష్ణ గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ మరియు కరెస్పాండెంట్ కె కృష్ణారావు, మేనేజ్మెంట్ సభ్యులు టి రాకేష్ రెడ్డి, ఆర్ ప్రదీప్ రెడ్డి , డైరెక్టర్స్ డాక్టర్ వి అనురాధ , డాక్టర్ సత్యప్రసాద్ లంక , ప్రిన్సిపాల్ డాక్టర్ బి ఎల్ రాజు , డీన్ ప్రొఫెసర్ ఏ వినయ్ బాబు, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ ఏ రమేష్ , అధ్యాపకులు నరసింహ, డా. ఆర్ గంగాధర్, జేపీ ప్రమోద్, వెంకటసుబ్బయ్య , విద్యార్థి వాలంటీర్లు మేధ, విశిష్ట, వర్షిత, గీతిక, ఆయేషా, అనన్య లతోపాటు వందలాది విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫార్మాస్యూటికల్ పరిశోధనలో ఎన్.వి.నాగజ్యోతికి పీహెచ్‌డి



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ఫార్మాస్యూటికల్ పరిశోధనను విజయవంతంగా పూర్తిచేసిన హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ పరిశోధక విద్యార్థిని ఎన్.వెంకట నాగ జ్యోతిని డాక్టరేట్ వరించింది. చక్కెర ఆధారిత వాహకాలను ఉపయోగించి ఘన వ్యాప్తి సాంకేతికత ద్వారా పేలవంగా కరిగే ఔషధాల జీవ లభ్యతను మెరుగుపరచడంపై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్ శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.డాక్టర్ నాగజ్యోతి చేసిన మార్గదర్శక అధ్యయనం ఔషధ శాస్త్రాలలో కీలకమైన సవాలును పరిష్కరిస్తుందని, పేలవంగా కరిగే ఔషధాల జీవ లభ్యతను పెంచుతుందని తెలియజేశారు. ఆమె పరిశోధన ఘన వ్యాప్తి పద్ధతుల్లో చక్కెర ఆధారిత వాహకాల వినూత్న వాడకాన్ని అన్వేషిస్తుందని, పేలవంగా నీటిలో కరిగే ఔషధాల ద్రావణీయత, కరిగే రేటులో గణనీయమైన మెరుగుదలలను ప్రదర్శిస్తుందన్నారు.ఈ అధ్యయనం ఫలితాలు బీసీఎస్ క్లాస్ %××% ఔషధాలతో సంబంధం ఉన్న పరిమితులను అధిగమించడానికి, చికిత్సా సామర్థ్యాన్ని, రోగి ఫలితాలను సమర్థవంతంగా మెరుగుపరచడానికి ఒక ఆశాజనక మార్గాన్ని అందిస్తాయని తెలిపారు. అంతేకాకుండా, చక్కెర ఆధారిత వాహకాల ప్రయోజనాలు, ప్రాసెసింగ్ సౌలభ్యం, ఖర్చు-ప్రభావం, అనుకూలమైన నియంత్రణతో పాటు పెద్ద ఎత్తున ఔషధ తయారీకి ఉపకరిస్తాయన్నారు. డాక్టర్ నాగజ్యోతి సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్డీ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం విశ్వవిద్యాలయం, హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, పలు విభాగాల అధిపతులు, సిబ్బంది పలువురు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.ఈ మైలురాయి డాక్టర్ నాగజ్యోతి అంకితభావం, శాస్త్రీయ నైపుణ్యాన్ని ప్రతిబింబించడమే కాకుండా అత్యాధునిక పరిశోధన, ఆవిష్కరణ, శాస్త్రీయ పురోగతి ద్వారా సామాజిక శ్రేయస్సుకు ఉపకరిస్తుందని తెలిపారు.

## స్వేచ్ఛ మరణం దిగ్భ్రాంతికరం

### టీడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఇ. చంద్రశేఖర్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీనియర్ జర్నలిస్ట కవయిత్రి స్వేచ్ఛ ఆకస్మిక మృతి అత్యంత బాధా కరమని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి ఇ. చంద్రశేఖర్ అన్నారు. శనివారం స్వేచ్ఛ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఎంతో భవిష్యత్తు ఉన్న ఆమె చిన్న వయసులోనే మనకు దూరమవ్వటం విచారకరం. తెలంగాణ రాష్ట్రం ఓ యువ జర్నలిస్టును కోల్పోయిందన్నారు. స్వేచ్ఛ మృతికి సంతాపం ప్రకటిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని రాష్ట్ర కార్యదర్శి ఇ. చంద్రశేఖర్ పేర్కొన్నారు.

## పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు




కూకట్ పల్లి, మేజర్ న్యూస్: జడ్పిహెచ్ఎస్ ఎల్లమ్మ బండ ప్రభుత్వ పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమాన్ని న్యాయవాది వీరమల్ల కేశవరావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 13వ అదనపు మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ న్యాయమూర్తి ప్రియాంక విచ్చేసి మాదక ద్రవ్యాల నివారణలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సు లో పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమానికి సీనియర్ న్యాయవాది కేశవరావు, ఈ కార్యక్రమంలో న్యాయవాదులు నటరాజ్, వైద్య అనిల్ కుమార్ శ్రీదేవి, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు రాధా పద్మజ, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్థానిక ఎస్సై అప్పారావు తదితర పోలీసు సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

## విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి : బొల్లారం సిఐ ఎం.రవీందర్ రెడ్డి

### : జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్లో నాయకత్వ పట్టాభిషేక కార్యక్రమం







జిన్నారం మేజర్ న్యూస్:విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలనీ, లీడర్షిప్ అనేది పదవి కాదని అది ఒక బాధ్యత అని బొల్లారం సిఐ ఎం.రవీందర్ రెడ్డి అన్నారు. శనివారం బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్ లో ఫౌండర్, డైరెక్టర్, సతీష్ కుమార్,చేర్మెన్ ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఓ ప్రత్యేక కార్యక్రమంలో సిఐ ఎం. రవీందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా






పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు నాయకత్వ లక్షణాలను విద్యార్థి దశ నుంచే అలవర్చుకోవాలని సూచించారు. నాయకుడంటే పదవి కాదని బాధ్యత అని పేర్కొన్నారు. క్రమశిక్షణ పట్టుదల అంకితభావం తో పాటు అన్ని విషయాల్లో అందరికీ ఆదర్శంగా నిలబడిన వ్యక్తి నాయకుడు అన్నారు. బాలికలు, బాలుర తరుపున ఎంపికైన విద్యార్థి నాయకులను సిఐ పాఠశాల యాజమాన్యంతో కలిసి అభినందించారు. ఈ సందర్భంగా మాదక ద్రవ్యాల నిర్మూలనలో భాగస్వాములు కావాలని, వాటికి దూరంగా ఉండాలని విద్యార్థులు పాఠశాల యజమాన్యం సిబ్బందితో సిఐ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పాల్గొన్న సీఐను స్కూల్ యాజమాన్యం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్ అకాడమిక్ డైరెక్టర్ స్మిత భోగరాజు, ప్రిన్సిపాల్ ద్రాక్షాయని, వైస్ ప్రిన్సిపల్ డి. నాగమణి , ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థులు తల్లిదండ్రులు, పాల్గొన్నారు.



## మీసేవ కేంద్రాలను తనిఖీ చేసిన తహసిల్దార్

### అధిక రుసుము తీసుకుంటే చర్యలు తప్పవు : తహసిల్దార్ అశోక్



కొండాపూర్ మేజర్ న్యూస్ : వినియోగదారులకు నిర్ణయించిన ధరలే వర్తించాలి అందులో అదనపు రుసుములు, ఇదే విధంగా మీ-సేవ కేంద్రాలు ప్రభుత్వం నిర్ణయించిన ధరల మేరకు మాత్రమే సేవలు అందించాల్సిందిగా తహసిల్దార్ అశోక్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా, మల్కాపూర్ మీ-సేవ కేంద్రాల ను ఆకస్మికంగా తనిఖీ చేశారు మీసేవ కేంద్రాల నిర్వహణపై ప్రజలకు అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. ప్రతి మీ-సేవ కేంద్రం ప్రభుత్వం గుర్తించిన ధరల ప్రకారం పారదర్శకంగా సేవలు అందించాలి ఎవరైనా నిర్ణయించిన ధరలకంటే ఎక్కువ అదపు చార్జీలు తీసుకుంటే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని మీసేవ నిర్వాహకులకు స్పష్టం చేశారు.

మీ-సేవ కేంద్రాలు ప్రభుత్వం తప్పనిసరిగా నిర్ణయించిన టారిఫ్ల వద్దే సేవలు అందించాలని తాసిల్దార్ అశోక్ . మాట్లాడుతూ సమయపాలన పాటిస్తూ దరఖాస్తుదారులకు సేవలు అందించాలని తెలిపారు

## ఆషాడ మాసం సందర్భంగా

## నేడు కూచన్ పల్లి లో వన భోజనాలు... సంస్కృతిక కార్యక్రమాలు



రామాయంపేట మేజర్ న్యూస్ : శ్రీ విశ్వవసు నామ సంవత్సరం ఆషాడ మాసం పురస్కరించుకొని మెదక్ జిల్లా బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 29వ తేదీ ఆదివారం నాడు మెదక్ మండలంలోని కూచన్ పల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో బ్రాహ్మణ కుటుంబ సభ్యుల సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు శలాక రాజేశ్వర శర్మ, ప్రధాన కార్యదర్శి కాశీనాథ్ రావు, కోశాధికారి హరి శర్మ తెలిపారు. జిల్లాలో ఉన్న బ్రాహ్మణులంతా వారి కుటుంబ సమేతంగా కలుసుకొని,ఆ ఒక్క రోజు అంత్యాక్షరి,సంగీత్ , కోలాటాలు, ఆట పాటలు నిర్వహించినట్లు తెలిపారు. అలాగే చదువులో .రాష్ట స్థాయిలో & జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ చాటిన .. 10, ఇంటర్ లలో మంచి మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు, ఐఐటీ, యన్ ఐ టి , యం బి బి యస్ , లలో సీట్లు సాధించిన పిల్లలకు, అలాగే వివిధ కళల్లో కల నైపుణ్యం ఉన్న పిల్లలకు వారి తల్లి తండ్రులకు సంఘం తరపున చిరు సత్కారం చేయనున్నట్లు తెలిపారు. సభ్యులందరూ సంప్రదాయ దుస్తులు ధరించి సమావేశానికి హాజరు కావాలని, కోలాటాలు ఆడే వారు కొలలు తెచ్చుకోవాలనీ సూచించారు .ఉదయం 10:00 నుండి సాయంత్రం 5:00 వరకు వివిధ కార్యక్రమా లు జరుగుతాయన్నారు.. జిల్లాలో ఉన్న బ్రాహ్మణ సంఘం సభ్యులందరూ కుటుంబ సమేతంగా సకాలంలో హాజరు వారు కోరారు.

### టి సురేష్ కుటుంబాన్ని పరామర్శించిన, త్రిష మణికంఠ



వట్టిపల్లి. సూర్య మేజర్ న్యూస్ : వట్టిపల్లి మండలంలోని మేడికుంద గ్రామంలో టి సురేష్ మరణంతో విషాద ఛాయలు నెలకొన్నాయి. మరణ వార్త తెలిసిన వెంటనే మంత్రి దామోదర రాజనర్సింహ గారి కుమార్తె, త్రిష మణికంఠ గారలు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి ,శవ-యాత్రలో పాల్గొన్నారు .సురేష్ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని అన్నారు .చిన్న వయసులో సురేష్ చనిపోవడం బాధాకరమని అన్నారు.


## మంజీరా డ్యాం సేఫ్

### ఏలాంటి పగుళ్ళు లేవు

- మరమ్మత్తుల కోసం మూడున్నర కోట్ల కేటాయించాం
- అన్ని పనుల కోసం అధ్యయనం చేస్తున్నాం
- నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జ







సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....మంజీరా డ్యాం ను శుక్రవారం. నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జ, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ లతో కలిసి మజీర డ్యాంను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో మాట్లాడారు. జంటనగరాల త్రాగు నీరు అందించే మంజీరా నది సేఫ్ అని అన్నారు. డ్యాం ఎలాంటి పగుళ్ళు లేవన్నారు. మ-రమత్తులకోసం మూడున్నర కోట్ల రూపాయలు కేటాయించమన్నారు. డ్యాం పనులకోసం అధ్యయనం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ రవీంద రెడ్డి హెచ్ఎండబ్ల్యూఎస్ పటాన్ చెరువు డివిజన్ II , జనరల్ మేనేజర్ మాణిక్యం, రాజం పేట్ & కులబ్గూర్,డి జి ఎమ్ , ఏ. రామక్రిష్ణ , నీటిపారుదల శాఖ అధికారులు , అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ..



రామాయంపేట మేజర్ న్యూస్ : సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్ అన్నారు. ఈ మేరకు నిజాంపేట మండల కేంద్రానికి చెందిన అనుపాటి శిరీష రూ. 32 వేల సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు కాగా శనివారం బాధిత కుటుంబానికి చెక్కును అందించారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులకు సహకరించిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు కొమ్మటబాబు,ఉపాధ్యక్షులు నాగరాజు,పంజా మహేందర్, సిద్ధ గౌడ్,వై.వెంకటేశం,వెల్దుర్తి శ్రీకాంత్ గౌడ్,గరుగుల శ్రీనివాస్,లీడర్ఎల్లం,సూరా రాములు,సుధాకర్,జాల శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు